
మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి
ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు
పల్నాడు | బాపట్ల | ప్రకాశం
ఆదివారం 12 ఏప్రిల్ 2026 | పేజీలు : 8




# రెవిన్యూ ప్రక్షాళన జరిగేనా...?!

- తమవారైతేనే సమస్యల పరిష్కారం
- రెవిన్యూలో రాజకీయుల పెత్తనం ఆగాలి
- వేల ఎకరాలు అక్రమార్కులకు దారాదత్తం
- పార్టీలు మారటం అదే పంథా కొనసాగింపు
- కొన్ని మండలాలలో మ్యూటేషన్లు ఆపేసిన ఎమ్మార్వోలు
- గత పాలకుల పుణ్యంతో నేటికి కోర్టుల చుట్టూ భ్రమణం
- అడ్డదిడ్డంగా 1బి, అడంగల్ రికార్డుల మార్పు
- రికార్డులు మార్చి సర్కార్, పేదల భూముల్లో వాలుతోన్న గద్దలు









**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)**

రెవిన్యూ వ్యవస్థ...ఇది ఒక మాయా ప్రపంచం. తిమ్మిని బమ్మి..బమ్మిని తిమ్మి చేయటంలో సిద్ధహస్తులు. పేదలు,సర్కార్ భూములను పెద్దలకు ధార దత్తం చేయడంలో అందవేసిన చేతులు ఇక్కడే ఉన్నాయి. బిల్ల బంట్రోతు దగ్గర నుంచి తాహశీల్దార్ల వరకు చేతులు తడపనిదే ఇక్కడ పనులు కావు. ప్రజా సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేసినా అవి ప్రజలను మభ్య పెట్టడానికే అన్నంత చందంగా అధికారులు, పాలకులు వ్యవహరిస్తున్నారు. గతంలో రాజకీయ కోణంలేని రెవిన్యూ వ్యవస్థలో ఇప్పుడు రాజకీయులు పెత్తనం కొనసాగుతోంది. ఇక్కడ ఆ పార్టీ.. ఈ పార్టీ అనే తేడా లేకుండా పైసలిస్తే పని జరుగతోంది. అదే విధంగా తన వారు వస్తే చివరి బంతిలో ఉన్నా అన్నం అందుతున్న చందంగా రెవిన్యూ వ్యవస్థలో ఉంది. ఇదిఇలావుండగా, రాష్ట్రంలోని అన్నీ నియోజకవర్గాలోప్రతి మండలంలో ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే రెవిన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఆయా ప్రాంత ద్వితీయశ్రేణి నాయకులు ఏది చెపితే ఎమ్మార్వోలే అవే చేయాలి. లేదంటే బదిలీలు చేస్తున్నారు. నేతలు చెప్పినట్లుగా నడిస్తే ప్రస్తుతం బాగానే ఉంటుంది. అధికారం మార్పు చెందితే వారికి ఇబ్బంది తప్పడం లేదు. ఇప్పటికే కొందరు అధికారులు కోర్టు కేసులు ఎదుర్కొంటున్నారు.గత ప్రభుత్వంలో చేసిన అనేక తప్పిదాల కారణంగా తాహశీల్దార్లు కొందరు విచారణను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాయలసీమ, పల్నాడు ప్రాంతాలలో అనేక భూ అవకతవకలు జరిగాయి. కొందరు అధికారులు సిమెంట్ కంపెన్లీకు అప్పనంగా భూములు ధారదత్తం చేశారు. సిమెంట్ కంపెనీల పేరుతో అనేక మంది పరిశ్రమదారులు భూములను కొనుగోలు చేశారు. కంపెనీలు తీసుకునే వందల ఎకరాల ప్రభుత్వ భూమికి తమ ఖాతాలలో వేసుకుని కొందరు అక్రమార్కులు అక్రమార్జనకు పాల్పపడ్డారు. ఇందులో కొంత మంది రిటైర్డు అధికారులు. ఆయా ప్రాంతాలలో స్థానికంగా ఉండే నేతలు అధికారులతో కుమ్మక్కై లక్షలాది రూపాయలు ఆర్జించారు. ఆ విషయంపై కొంత మంది ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు.ఈ భూములపై ఇప్పటికే కోర్టులలో కేసులు నడుస్తోంది. భూవివాదం విషయంలో జరిగిన, జరుగుతోన్న పరిణాయాలపై కలెక్టర్ కృతిక శుక్ల సీరియెస్‌గా ఉన్నారు. అక్రమంగా జరిగిన భూ అక్రమాలకు సంబంధించి అధికారులే బాద్యులంటూ కలెక్టర్ స్పష్టం చేయడంలో ఎవరి ద్వార అక్రమార్కులు ప్రభుత్వ భూమిని అప్పనంగా కాజేశారో నిగ్గు తేల్చాలని కలెక్టర్ స్పష్టం చేయంటం గత రెండు మాసాలుగా అధికారులు ఈ విషయంపై తర్జన భర్జన పడుతున్నారు. కొందరు కోర్టులకు తిరగలేక సతమత మవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములను రికార్డుల పరంగా ఎంత ఉంది ఎంత అక్రమార్కుల పాలు అయిందో వెంటనే ప్రభుత్వానికి తెలియజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లకు మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం అందుతోంది.

**గ్రీవెన్సు(పీజీఆరఎస్)లో కుప్పలు తెప్పలుగా భూ సమస్యలు:**

రాష్ట్రంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయబడిన ప్రజాసమస్యల పరిష్కరా వేధికలో వచ్చిన ధరఖాస్లులో సుమారు 60శాతం భూ సమస్యలవే ఉంటున్నాయి. కొందరు సరిహద్దుల కారణంగా ఘర్షణలు జరుగతున్నాయి. కొందరు నా భూమిని ఇతరుల పేర్లతో నమోదు చేయబడి ఉందని, మరొకరు తోక పేర్లతో లేని భూమి ఉన్నట్లుగా చేసుకుని పక్క భూములపై పడుతున్నారు.ఇలా ప్రతి వారం ఇదే తంతుగా గ్రీవెన్సులో నడుస్తున్నాయి. రెవిన్యూ అధికారులు చేసిన తప్పిదాలకు రైతులు బలవుతున్నారు. గత ప్రభుత్వంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయి. కొందరు రైతుల పొలాలు కాజేశారు. రికార్డులు తారుమారు చేశారు. దీంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. వందేళ్ళు భూ రీసర్వే జరగకపోవడంతో భూ సమస్యలు అధికమయ్యాయి. దీనికి తోడు 22ఎలోకి భూములు వెళ్ళడంతో వాటిని మార్పు చేసుకోవడానికి ఒక్కొక్క అధికారి కి లక్షలు ధారపోయాల్సిన పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వం 22ఎలో ఉన్న భూములను పరిశీలించి సక్రమమయితే వాటిని 22ఎ లిస్టునుంచి తొలగించాలని జీవో కూడా ఇచ్చింది. అయితే కొందరు రెవిన్యూ అధికారులు దీనానా అడ్డు పెట్టుకుని లక్షలాధి రూపాయలు దండుకుంటున్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరిఎస్‌గా ఉన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన గ్రీవెన్సులో మ్యుటేషన్ , పట్టాదారు పాసు పుస్తకాలకు సంబంధించి1.97,915 పిర్యాదులు రాగా,ల్యాండ్ నేచర్,క్లాసిఫికేషన్ సంబంధిత పుస్తకాలకు సంబంధించి 1,00835,రీ సర్వే అనంతరం భూములు తగ్గాయని వచ్చిన ధరఖాస్తులు 1,00,295,జాయింట్ ఎల్‌పిఎంలపై 2,40,479 ఫిర్యాదులునమోదు అయినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ఇదిలావుండగా, మండల కేంద్రాలలో నిర్వహించే గ్రెవెన్సులో అనేక భూ సమస్యలు వస్తున్నాయి. అవి పరిష్కరించకపోవడంతో జిల్లా గ్రీవెస్సులో అవే మళ్ళీ వస్తున్నాయి. వాటిని కలెక్టర్లు సంబంధిత ఎమ్మర్వోలకు రిఫర్ చేస్తారు. దీంతోవాటిని పరిష్కరించకుండా మూలన పడేస్తున్నారు.అయితే కొన్ని అధికార పార్టీ నేతల కనుసన్నలలో సమస్యలు పరిష్కారం కావడం విశేషం. పేద రైతుల భూ సమస్యలు మాత్రం యధా విధిగానే ఉంటున్నాయి.

**రీ సర్వే జరిగినా మళ్ళీ అవే సమస్యలు:**


సుమారు వందేళ్ళ తర్వాత జరుగతోన్న భూముల రీసర్వే జరిగినప్పటికీ సమస్యలు కొలిక్కిరాలేదు. రీ సర్వే జరిగిన ప్రాంతాలలో భూముల తగ్గాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. కాగా, ఇప్పటి వరకు రాష్ట్రంలో 6,693 గ్రామాలలో రీ సర్వే జరిగింది.మరో 10123 గ్రామాల్లో రీ సర్వే జరగాల్సి ఉంది. వాటిని 2027 డిసెంబర్ 31 నాటికి రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి మంగళవారం నిర్వహించిన రెవిన్యూ సమీక్షలో ఆదేశించారు.ఈ విషయంలో ప్రతినెల రెవిన్యూ వ్యవస్థపై సమీక్ష నిర్వహిస్తానని కూడా సిఎం చెప్పారు.దీంతో అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.

**ఆర్డీలవోలకు భూ వివాదాల పరిష్కారం:**

22ఎ భూ పరిష్కారం విషయంలో అధికారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. డాక్యుమెంట్ల వివారాలను టాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ లాంటి పటిష్ట వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉంది.కాగా, వివాదస్థల భూములుగా పరిగణించడం,వాటిని తొలగించడం లాంటి ప్రక్రియను గతంతో జేసిలు చేసేవారు. ఇక పై వాటిన ఆర్డీవో పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. చుక్కల భూములను 22ఎ జాబితా నుంచి వేగవంతంగా తొలగించాలని కూడా ముఖ్యమంత్రి సమీక్షలో అధికారులను ఆదేశించారు. ఇదిఇలావుండగా, గత ఏడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ వరకు 5.28 లక్షలధరఖాస్తులు రాగా,వాటిలో సుమారు 4.55 సమస్యలు పరిష్కారం అయినట్లు అధికారులు వెళ్ళడించారు. అంటే సుమారు 85 సమస్యలు పరిష్కరించనట్లు తెలుస్తోంది. అదే విధంగా 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు 22ఎ జాబితానుంచి తొలగించాలని 6,846 ధరాఖాస్లుఉ వచ్చినట్లు తెలుస్తోంది.వాటిలో ఎక్స్ సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులు,స్వాతంత్ర సమరయోదులు, 1954కంటే ముందున్న అసైన్డు భూములు కలిగిన వారు 22ఎ జాబితానుంచి తొలగించాలని కోరుతున్నట్లు తెలుస్తోంది.

**రాజకీయ జోక్యం ఉంటే సమస్య పరిష్కారం కష్టం:**

రెవిన్యూ వ్యవస్థలో రాజకీయ జోక్యం ఉంటే సమస్యలు పరిష్కారం కావడం కష్టమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికే రాజకీయుల జోక్యం లక్షలాధి ఎకరాల ప్రభుత్వ భూములు అప్పనంగా అధికారులు ధారాదత్తం చేసున్న నేపథ్యంలో వాటి చూపు రెవిన్యూ వ్యస్థపై లేకుండా చూడాలని కోరుతున్నారు.అదే విధంగా కొందరు అధికారుల తమ ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్న నేపథ్యంలో రాజకీయుల జోక్యం అవసరమేనన్న భావనకూడా వ్యక్తమవుతోంది.గత ప్రభుత్వంలో జరిగిన అనేక భూ డేగలపై ఇప్పటికే విచారణ జరుగతోన్న క్రమంలో ఈ ప్రభుత్వంలో కూడా కొన్ని తప్పిదాలు జరుగతున్నాయి. వాటిని ముఖ్యమంత్రి నియంత్రించని పక్షంలో ఎన్ని సమస్యల వేధికలు పెట్టిన పరిష్కారం కావనేది ప్రభుత్వం గుర్తించాలి.




## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**పిడుగురాళ్ల, ఏప్రిల్ 11( మనసులో మాట)..** సామాజిక సంస్కరణలకు విద్యారంగానికి జ్యోతిరావు పూలే చేసిన సేవలు అనిర్వచనీయమని పిడుగురాళ్ల మండల టిడిపి అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావ్ పూలే సామాజిక సంస్కరణలకు, విద్యారంగానికి ఎంతో కృషి చేశారన్నారు. అంటరానితనం, పారశా కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణం మరియు మండల కూటమి నాయకులు అందరు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే



**పల్నాడు, ఏప్రిల్ 11, (మనసులో మాట):** అచ్చంపేట మండలం రోకలిగుంటవారిపాలెం గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.కూటమి నాయకులతో కలిసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అణగారిన బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని అన్నారు.పూలే మహిళలకు విద్య అందించి సమానత్వ సమాజానికి కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రంపచోడవరం నూతన డిఎస్పీగా అషరఫ్ ఆలీ



**రంపచోడవరం మనసులో మాట ఏప్రిల్ 11..** పోలవరం జిల్లా రంపచోడవరం నూతన డిఎస్పీగా అషరఫ్ ఆలీ ను ప్రభుత్వం నియమించింది. అషరఫ్ ఆలీ 2023 బ్యాచ్‌కు చెందిన పోలీసు అధికారి. రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలలో సాధించిన విజయానికి ఏపీ గ్రూప్-1 విజేత'గా గుర్తింపు పొందారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( ఏ పీ పీ ఎస్ సి) నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఆయన ఈ హోదాను పొందారు. కడప జిల్లాకు చెందిన ఆలీ ను రంపచోడవరం డిఎస్పీగా నియమిస్తూ డీజిపి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.
కాగా రంపచోడవరం డిఎస్పీగా పనిచేసిన జి సాయి ప్రశాంత్ బదిలీ తర్వాత చింతూరు ఏ ఎస్ పి హేమంత్ రంపచోడవరం ఇన్చార్జి డిఎస్పీగా వ్యవహరిస్తున్నారు.

# సంఘసంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహనీయుడు

### - కలెక్టరేట్లో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**పల్నాడు, ఏప్రిల్ 11, (మనసులో మాట):** సంఘ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ,సమాజం కోసం కష్ట పడిన వ్యక్తి మహాత్మా జ్యూతీరావు పూలే అని జాయింట్ కలెక్టర్ సంజన సింహ పేర్కొన్నారు. శనివారం నరసరావుపేట కలెక్టర్ కార్యాలయములోని పి.జి.ఆర్. యస్ సమావేశ మందిరములో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆద్వర్యములో మహాత్మా జ్యోతీ రావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ స్థానిక శాసన సభ్యులు చదలవాడ అరవింద బాబుతో కలసి మహాత్మా జ్యోతీ రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జాయింట్ కలెక్టర్ మాట్లడ్డుతూ మహాత్మా జ్యోతీ రావు పూలే జీవిత చరిత్ర , పోరాటాలు, లక్ష్యాలు అందరూ తెలుసుకోవాలన్నారు. ఆనాటి పరిస్థితుల దృష్ట్యా అసమానతలు రూపు మాపుటకు కంకణం కట్టుకున్నారన్నారు. మహిళలు చదువు లేకపోవడం వలనను గుర్తింపు పొందడం లేదని గుర్తించి తన జీవిత భాస్వామిని ఉపాధ్యాయురాలుగా తీర్చి దిద్ది సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. సమాజం కోసం తీవ్రంగా కష్ట పడిన వ్యక్తి అని కొనియాడారు బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేశారన్నారు. బాలికా విద్యను ప్రోత్సాహించారన్నారు. నరసరావుపేట శాసన సభ్యులు డా. చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ మహాత్మా జ్యోతీ రావు పూలే జయంతిని ప్రభుత్వ పండుగా నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నారు. మహాత్ముల జీవిత చరిత్రలు , బయో గ్రఫీలు అనందరూ చదివి స్పూర్తి పొందాలన్నారు. అన్ని వర్గాలను ఆదుకోవడం ప్రభుత్వము కట్టుబడి ఉన్నదని తెలిపారు. తొలుత పల్నాడు బస్టాండు వద్ద కల మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహానికి జాయింట్ కలెక్టర్ సంజన సింహా , శాసన సబ్యులు డా. చదలవాడ అరవింద బాబుతో కలసి పూల మాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు.

# భారతదేశపు తొలితరం సామాజిక పోరాటయోధుడు జ్యోతిరావు పూలే

### - ప్రభుత్వం బి.సిలకు రక్షణ చట్టం అమలు చేయాలి - బి.సిలకు నూతన భవనం "పేట"లో ఏర్పాటు చేయాలి
### - సంఘాలు సంఘటితం కావాల్సిన అవసరం ఆవశ్యకత ఉంది - ప్రజా సంఘాల నాయకులు



**పల్నాడు,ఏప్రిల్ 11, (మనసులో మాట):** మహాత్మ జ్యోతిరావు పూలే 1827, ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోనాటి సమాజ కట్టు బాట్లకు తగినట్లుగా పద మూడేళ్లకే ఆయనకు తొమ్మి దేళ్ల సావిత్రీబాయితో పెళ్లి అయింది. పూలు సాగుచేసి అమ్మే వ్యాపారం చేస్తున్నం దున వారి ఇంటిపేరు పులేగా స్థిరపడింది. ఓసారి స్నేహి తుడి ఇంట పెళ్లికి వెళ్లినప్పుడు కులం పేరుతో జరిగిన అవ మానం జ్యోతిరావు జీవితాన్ని మలుపు తిప్పింది. సంఘసం స్కర్తను, రచయితను చేసింది. కులవివక్షకు వ్యతిరేకంగా, దళితుల హక్కుల కోసం, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ... పోరా డారని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. శనివారం చిలకలూరిపేట పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీ నందు గల రాష్ట్ర బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్య యాదవ్ గెస్ట్ హౌస్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి 'సత్యశోధక్ సమాజ్'ని ఏర్పాటుచేసి, కులవివక్షను ప్రశ్నిస్తూ, ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించింది. సావిత్రి భర్త సహకారంతో సంఘ సంస్కరణ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొనేవారు. ఆనాటి సామాజిక అడ్డంకులను అధిగమిస్తూ ఈ జంట దేశంలోనే మొదటిసారి పుణెలో 1848లో బాలికల కోసం పాఠశాలను స్థాపించారు. అక్కడ బోధించడానికి టీచర్లు లేకపోవడంతో సావిత్రికి చదువు నేర్పి ఉపాధ్యాయు రాలిని పూలే చేశారు. అంతేకాకుండా రైతులు, మహిళలు, కార్మికుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించారని పేర్కొన్నారు. 'గులాంగిరి', 'తృతీయ రత్న' వంటి పులె రచనలు బహుళ ప్రాచుర్యం పొందాయి. పక్షవాతం వచ్చి శరీరం ఒక పక్క పని చేయకపోయినా, ఎడమ చేత్తో తన చివరి పుస్తకం 'సార్వజనిక సత్య ధర్మ'ను పట్టుదలతో పూర్తిచేసి 63 ఏళ్లకే తుదిశ్వాస విడిచారని నాయకులు తెలిపారు.ఆయన కృషికి గుర్తిం పుగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ గురుకుల పాఠశాలలకు మహాత్మా జ్యోతిబా పూలే పేరు పెట్టడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ముద్దుల వెంకట కోటయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్, రాష్ట్ర యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరావు, బీసీ ఐక్య కార్యచరణ సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ఆది మూలం గురు స్వామి, పిడిఎం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులువి. కోటా నాయక్ బైండ్ల పల్నాడుజిల్లా అధ్యక్షులు నాగండ్ల వెంకట్రావు, ప్రైవేట్ ఉపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షులు చెన్నకేశవుల రాంబాబు,బి.సి నాయకులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, గాలేటి వెంకట చలపతిరావు, బి రాంబాబు నాయక్, గుంజి బాల సుబ్రహ్మణ్యం తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజయ పథం-విట్ జూనియర్ కళాశాలలు



**పల్నాడు, ఏప్రిల్ 11, (మనసులో మాట):** నరసరావుపేటలోని రావిపాడు రోడ్డులోని విట్ జూనియర్ కాలేజ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్స్ కె.ఎస్.ఆర్ మరియు డి.ఎస్.ఆర్ మాట్లాడుతూ మా కాలేజీ గత కొంతకాలం నుండి ఆక్స్ఫర్డ్ విట్ పేరు మార్చి విట్ జూనియర్ కాలేజీ గా కొనసాగుతున్నామని ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. మా విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, వారికి ఉత్తమ విద్యా బోధన అందిస్తూ మంచిర్యాంకులను సాధించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ప్రజలకు,గుంటూరు నగరంలోని చంద్రమౌళి నగర్ పరిధిలో ఉన్న ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థలో విద్యార్థులకు జేఈఈ మెయిన్స్ పరీక్షకు సంబంధించి ఫేక్ హాల్ టికెట్లు ఇవ్వబడినట్లు తెలిసిందని, దీని వలన ఆ విద్యార్థులు పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయినట్లు సమాచారం అనిందని అన్నారు. అయితే గతంలో మా సంస్థను కొంతకాలం ఆక్స్ఫర్డ్ విట్ అనే పేరుతో పిలిచిన విషయం నిజమేనని,ఆ పేరుతో కొన్ని పరిపాలనా మరియు ఇతర సమస్యలు ఎదురైనందున మేము ఆ పేరును పూర్తిగా విరమించుకొని, ప్రస్తుతం విత్ జూనియర్ కాలేజీ పేరుతో స్వతంత్రంగా కొనసాగుతున్నామని తెలిపారు.గుంటూరులోని ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థతో మా సంస్థకు ఎటువంటి సంబంధం లేదని అన్నారు.మా సంస్థకు గుంటూరులో కూడా స్వంత బ్రాంచ్ ఉన్నదని అది పూర్తిగా మా నిర్వహణలోనే పనిచేస్తోందని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం పారదర్శకతతో, నిబద్ధతతో మా సేవలను అందిస్తున్నాము.విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఇటువంటి సంఘటనలపై అపోహలకు గురి కాకుండా, సంబంధిత సంస్థల వివరాలను ధృవీకరించుకుని నిర్ణయాలు తీసుకోవాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ సాంబశివరావు, డి.శ్రీనివాసరావు, రంగారావు, సిహెచ్.రాజారెడ్డి, మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.